# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 298 పేజీలు - 6 బుధవారం 18 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# నియంత పాలనలో మగ్గిన తెలంగాణ



- పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం
- మాది ఫామ్‌హౌజ్ పాలన కాదు
- ప్రజాపాలనోత్సవంలో సీఎం రేవంతరెడ్డి
- అమరుల స్థూపం వద్ద నివాళి..
- పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్17:** గడిచిన పదేళ్లు నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో వివరాలు 2లో

# అమెరికాలో క్వాడ్ సమ్మిట్

- 21 నుంచి యూఎస్‌లో పర్యటించనున్న మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్17:** ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన ఖరారయ్యింది. ఈనెల 21 నుంచి 23 వరకు మూడు రోజుల పాటు మోదీ అమెరికాలో పర్యటించనున్నారు. జో బైడెన్ ఆధ్వర్యంలో డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో జరగబోయే క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొననున్నారు. ఈ సమ్మిట్‌కు ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, జపాన్ పీఎం ఫుమియో కిషిడా సమావేశమవుతారు. ఈ సమ్మిట్ ఈసారి భారత్ లో జరగాల్సి ఉంది. అయితే అమెరికా విజ్ఞప్తి మేరకు 2025లో క్వాడ్ సమ్మిట్ భారత్ లో నిర్వహించనుంది. సెప్టెంబర్ 22న ప్రవాస భారతీయులను ఉద్దేశించి మోదీ ప్రసంగించ నున్నారు. ఈ ఈవెంట్‌కు 24 వేల మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉంది. సెప్టెంబర్ 23న న్యూయార్క్లో జరిగే యూఎన్ సమ్మిట్ ఫర్ ధి ఫ్యూచర్ లో ప్రధాని మోదీ పాల్గొననున్నారు.



## తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిన రోజు: డిప్యూటీ సీఎం భట్టి

**తొలి అక్షరం/హైదరాబాద్/ఖమ్మం,సెప్టెంబర్17:** తెలంగాణ ప్రజలకు 1948 వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన నిజాం నిరకుంశ పాలన నుంచి విముక్తి లభించిందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా ఉత్సవాలు నిర్వహిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఖమ్మం పరేడ్ గ్రౌండ్ లో ప్రజాపాలన ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. 76 ఏళ్ల కిందట ఇదే రోజున తెలంగాణకు నాటి హైదరాబాద్ సంస్థానం రాజుల పాలన నుండి విముక్తి లభించి, ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ

- చేతనైతే ఇచ్చిన హామీలు అమలు చేయండి
- రైతుబంధు వెంటనే ఇచ్చి నిజాయితీ చూపండి
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ
- తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్17:** ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే సచివాలయం ఎదుట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని స్థాపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మాజీ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టారని.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి చెప్తున్నారని... కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బాధపడుతుందంటూ ఎద్దేవా చేశారు. మీకు చేతనైతే హామీలు అమలు చేయండి. వివరాలు 2లో

## తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రాణి కుముదిని



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్17:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాణి కుముదిని నియమితులయ్యారు. ప్రస్తుత కమిషనర్ పార్థసారథి పదవీకాలం ఈ నెల ఎనిమిదో తేదీతో ముగియడంతో ఆయన స్థానంలో రాణి కుముదిని నియమిస్తూ గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ఆదేశాలు జారీ చేశారు. మూడేళ్లపాటు రాణి కుముదిని ఎస్ఈసీగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 1988 బ్యాచ్‌కు చెందిన కుమిదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర సర్వీసుల అనంతరం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు చేపట్టారు. 2023 ఎన్నికలకు ముందు పదవీ విరమణ చేశారు. అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ఆమెని తిరిగి అదే హోదాలో కొనసాగించింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నూతన ఎస్ఈసీ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఢిల్లీ సీఎంగా అతిశి

- ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ఆప్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్17:** దిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో..ఆయన స్థానంలో అతిషీని తదుపరి సిఎంగా ఆప్ నేతలు ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించిన నేపథ్యంలో తర్వాత సిఎంగా ఎవరు బాధ్యతలు తీసుకుంటారనే ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి అతిషిని ఢిల్లీ కొత్త సిఎంగా కేజ్రీవాల్ ప్రకటించారు. సిఎంగా ఆతిషి బాధ్యతలు చేపడతారని ఆయన వెల్లడించారు. సిఎంగా ఎవరిని నియమించాలని పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో కేజ్రీవాల్ చర్చించారు. అనంతరం శాసనసభా పక్ష సమావేశంలో మంత్రి అతిషి పేరును ప్రతిపాదించారు కేజ్రీవాల్.ఈ ప్రతిపాదనకు శాసనసభాపక్షం ఆమోదం తెలిపింది.ఇక, మంగళవారం సాయంత్రం కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. సాయంత్రం లెఫ్ట్ నెంట్ గవర్నర్ ను కలిసి తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కు అందజేయనున్నారు. సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రజలు తనకు సర్టిఫికెట్ ఇచ్చేంతవరకూ ముఖ్యమంత్రి పదవిలో ఉండబోనని స్పష్టంచేశారు. సీఎం కుర్చీ నుంచి దిగిపోయి.. మధ్యంతర ఎన్నికలకు వెళ్లి ప్రజల్లో తన విశ్వసనీయతను వివరాలు 2లో

# పటేల్ కృషితోనే తెలంగాణకు విమోచనం

- ఆపరేషన్ పోలోతో విముక్తి కల్పించిన ఉక్కు మనిషి
- విమోచనోత్సవాలపై ఇంతకాలం రాజకీయం
- పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించిన కిషన్ రెడ్డి



2లో

# బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

- అత్యధికంగా 30లక్షల ఒకవేయికి వేలం
- పోటీపడి దక్కించుకున్న బిజెపి నేత కొలను శంకర్ రెడ్డి
- లడ్డూను ప్రధాని మోడీకి అంకితమిస్తున్నట్లు ప్రకటన




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్17:** బాలాపూర్ గణపతి లడ్డూ మరోసారి రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం కొత్త రికార్డులు సృష్టించుకొని బాలాపూర్ గణెలిష్ లడ్డూ పైపైకి వెళ్తోంది. ఈసారి కూడా అందరి అంచనాలకు తగ్గట్టుగానే పోటాపోటీగా వేలం సాగింది. కొత్తగా తీసుకొచ్చిన రూల్ ప్రకారం ముందుగా గతేడాది లడ్డూ అమ్ముడుపోయిన ధర డబ్బులు డిపాజిట్ చేస్తేనే ఈసారి వేలంలో పాల్గొనే అవకాశం ఇచ్చారు. అందుకే చాలా తక్కువ మంది ఈ డబ్బులు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొన్నారు. గతేడాది 27 లక్షలకు లడ్డూ వేలంలో అమ్ముడుపోయింది. దీంతో ఆ 27 లక్షలు డిపాజిట్ చేసిన కొద్ది మంది మాత్రమే ఈ వేలంలో పాల్గొన్నారు. గతేడాది ఆక్షన్‌లో పాల్గొన్న దయానందరెడ్డి కూడా ఈసారి 27 లక్షలు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. పోటీలో ఉన్నది తక్కువ మంది అయినప్పటికీ వివరాలు 2లో

## హైదరాబాద్‌లో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్17: నగరంలో ప్రశాంతంగా వినాయక నిమజ్జనాలు జరుగుతున్నాయని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. గతేడాది మాదిరి నిమజ్జనాలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. బాలాపూర్ గణేశుడిని కూడా త్వరగా నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక నిమజ్జనంలో భాగం నగరంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సీపీ ఆనంద్ తెలిపారు. షిఫ్ట్ ల వారీగా 25 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని, ఇంకా 20, 30 వేల విగ్రహాల నిమజ్జనం పెండింగ్ లో ఉండొచ్చని, అయి కూడా రేపు ఉదయంలోపు నిమజ్జనం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని సీపీ చెప్పారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు ప్రజారవాణాను వినియోగించుకోవాలని సూచించారు.

## రాష్ట్రంలో తొలి కంటెయినర్ పాఠశాలను ప్రారభించబోతున్న మంత్రి సీతక్క...

తొలి అక్షరం/ములుగు,సెప్టెంబర్17: జిల్లాలో తొలి కంటైనర్ స్కూల్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు . కన్నాయిగూడెం మండలంలోని కాంతనపల్లి అటవీ ప్రాంతంలో బంగారుపల్లి ఆవాస గ్రామంలో రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన కంటైనర్ స్కూల్ ను సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ పాల్గొన్నారు. ప్రస్తుతం గుడిసెలో నడుస్తున్న పాఠశాల శిధిలావస్థకు చేరుకుంది. అటవి ప్రాంతం కావడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. దీంతో ఇక్కడ కంటెయినర్ పాఠశాలను సీతక్క ఏర్పాటు చేశారు. ఈ కంటెయినర్ స్కూల్ 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుంది. ఇందులో ఇద్దరు టీచర్లు పనిచేస్తుండగా..వారితో పాటు విద్యార్థులు సౌకర్య వంతంగా కూర్చునే విధంగా కంటేయినర్ స్కూల్ ను ఏర్పాటు చేశారు.

### సుప్రీం బుల్‌డోజర్ ఆదేశాలు

## హైడ్రాకు వర్తించవు

### - స్పష్టం చేసిన కమిషనర్ రంగనాథ్

తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్17:బుల్డోజర్ న్యాయాన్ని ఆపాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు.




ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని నేరస్థులు, నిందితుల ఆస్తుల కూల్చివేతలకు మాత్రమే సుప్రీం ఆదేశాలు వర్తిస్తాయన్నారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించి నిర్మించిన వాటిని మాత్రమే హైడ్రా కూల్చివేస్తుందని స్పష్టం చేశారు. నేరస్థులు, నిందితులకు సంబంధించిన ఎలాంటి ఆస్తుల జోలికి హైడ్రా వెళ్లడం లేదని రంగనాథ్ పేర్కొన్నారు. బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపులో తమ ఆదేశాలు వర్తించవన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రంగనాథ్ గుర్తుచేశారు. హైడ్రా కూల్చివేతలపై ఇటీవల పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించారు. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేస్తుందని, న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది.తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాలు రావడంతో రంగనాథ్ స్పందించారు. ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని స్పష్టం చేశారు.

## ఢిల్లీ సిఎంగా అతిశి

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షించుకుంటా నని ప్రకటించారు. మద్యం విధానానికి సంబంధించిన కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ గతవారమే తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ క్రమంలోనే మంగళవారం కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేయనున్నారు. ఈమేరకు లెఫ్టనెంట్ గవర్నర్ (ఎల్జీ) వీకే సక్సేనాను కలిసేందుకు ఆయన అపాయింట్‌మెంట్ కోరగా సాయంత్రం 4.30 గంటలకు సమయం కేటాయించినట్లు రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. కేజ్రీవాల్ రాజీనామాను ఎల్జీ ఆమోదించిన తర్వాత.. కొత్త సీఎంగా ఆతిశీ పేరును ఆప్ ఎమ్మెల్యేలు గవర్నర్‌కు సమర్పించనున్నారు. సెప్టెంబరు 26-27 తేదీల్లో దిల్లీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఆ సమావేశాల్లోనే ఆతిశీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఆప్ వర్గాలు వెల్లడించాయి. ఈసారి డిప్యూటీ సీఎంగా ఎవరినీ ప్రకటించే అవకాశాలు లేవని తెలుస్తోంది. దిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే నవంబరులోనే మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండు చేస్తున్నారు. అయితే, ఎన్నికల సంఘం మాత్రం ముందస్తుకు సుముఖంగా లేదని తెలుస్తోంది. ఫిబ్రవరిలోనే ఈసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం.కాగా, మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ ఇటీవలే బెయిల్ పై విడుదలయ్యారు. అయితే, బెయిల్ మంజూరు చేస్తూ.. సిఎం కార్యాలయానికి వెళ్లకూడదని, అధికారిక్క ÷ల్స్ పై సంతకం చేయకూడదని కేజ్రీవాల్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది. దీంతో కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## నియంత పాలనలో మగ్గిన తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాదు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.' అని సీఎం పేర్కొన్నారు.

# ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

420 అడ్డగోలు హామీలు అమలు చేయండి. చేతనైతే రైతుబంధు ఇవ్వండి వానాకాలంకు 14 రోజులే మిగిలింది. చేతనైతే కరెంటు సరిగా ఇవ్వండి. చేతనైతే పింఛన్లు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. రేవంత్ రెడ్డి చేతనైతే మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి అంటూ హితవుపలికారు. పోలీస్ బండ్లల్లో డీజిల్ పోయడానికి నిధులు ఇవ్వడంలేదని విమర్శించారు. రామగుండంలో రూ.2 కోట్లు డీజిల్ బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు. అక్కడ బంకు వాళ్లు పోలీస్ బండ్లకు డీజిల్ పోయడం లేదని తెలిపారు. ఇంకో 14 రోజుల్లో వర్షాకాలం ముగుస్తుందని.. ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4000 అన్నారు అది లేదని.. మహిళలకు రూ. 2500 అన్నారని.. చేతనైతే అది ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు అని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అన్నారని... 9 నెలలు అయిపోయిందని ఉద్యోగాల ప్రస్తావన లేదని... చేతనైతే ఇవ్వని చేసి చుపెట్టాలన్నారు. ఈ రాష్ట్రంలో ఇంతవరకు పాలన అనేది లేదని..కానీ రేవంత్ రెడ్డి ఇవాళ ప్రజపాలన దినోత్సవం జరుపుతున్నారని మాజీ మంత్రి మండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థులు విష ఆహారం తిని అవస్థలు పడుతున్నారని తెలిపారు. గురుకుల విద్యార్థినులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గురుకుల టీచర్లను 2500 మందిని తీసీ పక్కన పెట్టారన్నారు. రాష్ట్రంలో పారిశుధ్యం పడకేసిందని.. ఎక్కడ చూసినా చికెన్ గున్యాలు, డెంగ్యూలు, విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. పల్లెల్లో ప్రజలు దోమల బారిన పడుతున్న పిచికారి లేదన్నారు. హోంగార్డులకి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో హెల్త్ ఎమ్జ్గ÷న్సీ పెట్టే విధంగా పరిస్థితి ఉందన్నారు. ఏ ఇంట్లో చూసినా పిల్లలు జ్వరాల బారిన పడి బాధపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉంటే ఇవన్నీ పట్టించుకోకుండా కేవలం కేసీఆర్‌ను బీఆర్ఎస్ నాయకులను తిట్టడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవైపు సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు కేటీఆర్ పిలుపినిచ్చిన విషయం తెలిసిందే. ముందుగా తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు కేటీఆర్. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు హాజరయ్యారు.

# రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి

### - ప్రజాపాలన జెండా ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి

తొలి అక్షరం/వరంగల్,సెప్టెంబర్17: కాకతీయులు పాలించిన గొప్ప చరిత్ర ఉన్న వరంగల్ నగరాన్ని తెలంగాణకు రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ లో మంత్రి పొంగులేటి జెండా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చారిత్రాత్మక వరంగల్ నగర అభివృద్ధిపై మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని.. వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేయబోతున్నామన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఒక ప్రత్యేకత ఉందన్న మంత్రి... హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైన సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలనా




దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాలు పోరాటాల ఫలితంగా ఈ విజయం సాధించుకున్నామంటూ..ఆ త్యాగధనులందరికీ నివాళు లర్పించారు. వరంగల్ నగరం వరద ముంపునకు గురికాకుండా వరద నీరు సాఫీగా వెళ్లడానికి నాళాలను నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో నిరాధారణకు గురైన చారిత్రాత్మక కాకతీయ కాలంనాటి గుడులను పునరుద్ధరించి ధూప దీప నైవేద్యాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గత ప్రభుత్వం వరంగల్ లో నిర్మించ తలపెట్టిన కాళోజీ కళా క్షేత్రానికి శంకుస్థాపన చేసి గాలికి వదిలేసింది. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళాక్షేత్రం పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. వరంగల్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు.ఆయన మంత్రి కొండా సురేఖతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వరంగల్ బస్ స్టాండ్ , ఏస్ ఎన్ ఎం.జంక్షన్ లో బల్దియా స్మార్ట్ సిటీ నిధులు రూ.60 లక్షల వ్యయం తో నిర్మించిన జంక్షన్ అభివృద్ధి పనులను న మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య , నగర మేయర్ గుండు సుధారాణి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్న పేట ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డా సత్య శారద, కమిషనర్ డా అశ్విని తానాజీ వాకడే పలువురు పాల్గొన్నారు.

## బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

పోటీ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పోటీలో ఉన్న కొద్దిమంది లడ్డూ కోసం హోరాహోరీగా తలపడ్డారు. చివరకు 30 లక్షల ఒక వెయ్యి రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. గతేడాది ఈ లడ్డూను 27 లక్షల రూపాయలకు ఈయన దక్కించుకున్నారు. ఇసారి కూడా 27 లక్షలు డిపాజిట్ చేసి వేలంలో పోటీ పడి మరీ భారీ ధర చెల్లించి లడ్డూను ఇంటికి తీసుకెళ్లారు. గతేడాది లడ్డూ దక్కించుకున్న తర్వాత బాగా కలిసి వచ్చిందని అందుకే ఈసారి పోటీ పడి మరీ సొంత చేసుకున్నట్టు చెప్పుకొచ్చారు. బాలాపూర్ గణెళిశ్ లడ్డూ వేలంపాటలో ఈసారి రికార్డు స్థాయి ధర పలికింది. 30లక్షల 1000 రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది లడ్డూ రూ.27 లక్షలు పలికింది. స్థానికేతరుడైన దాసరి దయానంద్‌రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం ఉదయం 11 గంటలకు బాలాపూర్ గణెళిశుడి శోభాయాత్ర ప్రారంభం అయ్యింది. లడ్డూను దక్కించుకున్న అనంతరం కొలను శంకర్‌రెడ్డి మాట్లాడారు. బాలాపూర్ లడ్డూ మా కుటుంబానికి దక్కడం ఇది తొమ్మిదో సారి. ఈ లడ్డూను ప్రధాని మోదీకి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. 1994 నుంచి బాలాపూర్‌లో లడ్డూ వేలం పాట కొనసాగుతోంది. మొదట రూ.450తో ప్రారంభం కాగా.. 2016లో రూ.14.65 లక్షలు, 2017లో రూ.15.60 లక్షలు, 2018లో రూ.16.60 లక్షలు, 2019లో 17.60 లక్షలు, 2021లో రూ.18.90 లక్షలు, 2022లో రూ.24.60 లక్షలు పలికింది. 2020లో కరోనా కారణంగా వేలం పాట రద్దు చేశారు. బాలాపూర్ ముఖ్య కూడలిలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## గల్ఫ్ దేశాల్లో పనిచేస్తోన్న తెలంగాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది

తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్17: గల్ఫ్ కార్మికులు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు పరిహారం. 2023 డిసెంబర్ 7 నుంచి చోటు చేసుకున్న ఘటనలకు ఇది వర్తిస్తుంది.గల్ఫ్ కార్మికుల స్థితిగతుల అధ్యయనానికి అడ్వైజరీ కమిటీ ఏర్పాటు ప్రజా భవన్ లో కొనసాగుతోన్న ప్రజావాణి కార్యక్రమంలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల కోసం ప్రత్యేకంగా "ప్రవాసి ప్రజావాణి" కౌంటర్ ఏర్పాటు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల అడ్మిషన్లలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం.

## పటేల్ కృషితోనే తెలంగాణకు విమోచనం

### - ఆపరేషన్ పోలోతో విముక్తి కల్పించిన ఉక్కు మనిషి
### - విమోచనోత్సవాలపై ఇంతకాలం రాజకీయం
### - పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించిన కిషన్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్17:నియంతృత్వ నిజాం నుంచి ప్రజలకు విమోచన లభించిన రోజు ఇది అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.



పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరేడ్ మైదానంలో జాతీయ జెండాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అమరజవాన్ల స్తూపం, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు నివాళులర్పించారు. కిషన్ రెడ్డి మాట్లాడారు. నిజాంపై వేల మంది ప్రజలు వీరోచితంగా పోరాటం చేశారని కొనియాడారు. ప్రజల బలిదానాలు, త్యాగాల తరువాత తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. రజకార్ల మెడలు వంచడంలో దివంగత మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్‌ది సాహసోపేత పాత్ర అని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రజాకార్ల వారసత్వ పార్టీకి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కొమ్ముకాస్తున్నాయని దుయ్యబట్టారు. భర్కత్ పురలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను వైభవంగా నిర్వహించాలని ప్రధాన మంత్రి మోదీ ప్రకటన చేసిన తర్వాతే మిగతా పార్టీలు నిద్రలో నుంచి మేల్కొన్నాయని వ్యాఖ్యానించారు. నిజాం, రజాకార్ల ఆగడాలకు ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ పటేల్ ముగింపు పలికారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటంలో ఎందరో ప్రాణాలు అర్పించారు. హైదరాబాద్ స్వాతంత్ర్యం కోసం ఎందరో సైనికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. రజాకార్లు గ్రామాల్లో హత్యలు, మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం పాలనలో మహిళలపై లెక్కలేనన్ని ఆగడాలు జరిగాయన్నారు. జలియన్‌వాలాబాగ్ తరహా ఘటన గుండ్రాంపల్లిలో జరిగిందని.. ఆ ఘటనలో ఎంతో మంది నేలకొరిగారని పేర్కొన్నారు. తెలంగాణను పాలించిన పార్టీలన్నీ ఓటు బ్యాంకు కోసమే పనిచేశాయన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదన్నారు. విమోచనోత్సవాలతో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలు శోభాయ మానంగా మారాయి. పోలీసుల కవాతులు, వీవీఐపీల రాక, కళాకారుల నృత్యాలతో విమోచన వేడుకలు నభూతో నభవిష్య త్ అన్నట్లుగా సాగాయి. వేడుకల్లో కళాకారులు నృత్యాలతో అలరించారు. తెలంగాణ సంస్కృ తి ఉట్టిపడేలా సంప్రదాయ వస్త్రాలంకరణలో ప్రదర్శనలు ఇచ్చారు. మూడు రాష్ట్రా కళారూపకాల ప్రదర్శ నతో పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలు మార్మోగాయి. డప్పుదరువులు, ఒగ్గు కథలతో కళాకారులు హోరెత్తించారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు




**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్ 17:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంను దంతాలపల్లి మండల కేందంలో పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో, గ్రామపంచాయతీలో తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా . మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వివేక్ రామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ దంతాలపల్లి మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టినంక మొదటి సారి గ్రామ పంచాయతీకి రావడంతో కార్యదర్శి తన సిబందితో ఆశా వర్కర్లతో, కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత,ఆర్ ఐ నజీముద్దీన్,కార్యదర్శి వెంకన్న, రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది. పోలీస్ సిబ్బంది,సూర్య ప్రకాష్ రెడ్డి, రాజు, గణేష్, శంకర్,గ్రామ పంచాయతీ కారోబార్ యాకన్నా, శానిటేషన్ సిబ్బంది, ఆశా వర్కర్లు,అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన కలామ్స్ ఫౌండేషన్ సభ్యుల




**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 17:** మండలానికి వచ్చిన నూతన ఎస్సైరాకేష్ రెడ్డిని ఉప్పరపల్లి కాలామ్స్ ఫౌండేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మా నించి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను వారికి వివరించారు ఈ సందర్భంగా ఎస్సై రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన,అసాంఘిక కార్యక్రమాలకు పాడిన ఎంతటి వారైనా కఠినమైన చర్యలు తప్పవని, గ్రామాలలో పెట్రోలింగ్ తప్పనిసరి చేస్తామని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన,పోలీసువారికి సమాచారాన్ని ఇవ్వాలని,వారు సూచించారు,ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాషమియా, పరికి మధుకర్, లీగల్ అడ్వైజర్ ఊడుగుల రాజు,ఫౌండేషన్ సభ్యులు కుక్కల రాజు,కుర్రు రవికుమార్,రెడ్డబోయిన ఓదేలు పాల్గొన్నారు.

## నాణ్యతలేని విద్యా ప్రమాణాలు: రవి రాజ్ రాథోడ్

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 17:** తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక విశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీలలో ఇంచార్జి విసిలతో, కాంట్రాక్ట్ అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థిలోకం కోరుతోంది. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం, రిసెర్చ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారి పట్టాయి. అభివృద్ధి, నాణ్యత లేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగులలో పడిపోతున్నాయి. ఫలితంగా క్యాంపస్ రిక్రూట్మెంట్లలో కూడా మన ఉన్నత విద్యా సంస్థలు క్రమంగా వెనుకపడిపోతుండడం దురదృష్టకరం అని ఎన్ బి ఎం ఐ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ అన్నారు, అదేవిధంగా విద్యా ప్రమాణాలను పెంచడానికి విశ్వవిద్యాలయాలను నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



## మీలాద్ -ఉన్-నబీ సందర్భంగా ముస్లిం సోదరులు అన్నదాన కార్యక్రమం

**- చెడును వీడాలి సమాజ శ్రేయస్సుకు ఏకం కావాలి: అధ్యక్షులు.ఎండి భాష**



**తొలి అక్షరం/చెన్నారావుపేట్, సెప్టెంబర్ 17 :**మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు వలేహివసల్లం పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే మీలాద్ – ఉన్-నబీ పురస్కరించుకొని ఉప్పరపల్లి గ్రామంలో ముస్లిం సోదరులు ఉప్పరపల్లి గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కుల మతాలతో సంబంధం లేకుండా అందరినీ ఆహ్వానించడం జరిగింది మహమ్మద్ ప్రవక్త సూచించిన విధంగా ప్రజలందరూ సన్మార్గంలో నడిచి చెడును విడనాడి సమాజ శ్రేయస్సుకు ప్రజలందరూ ఏకమై నడవాలని ముస్లిం సోదరులు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమాలో ప్రజలందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జలీల్ ఆఫీస్,షరీఫ్,మదిన మసీద్ కమిటీ సభ్యులు మరియు కలామ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపనఅధ్యక్షులు.ఎండిభాషమీద,మరియు కార్యదర్శి పరికి మధుకర్ శ్రీ పాల్ రెడ్డి శ్రీనివాసరెడ్డి కరుణాకర్ రెడ్డి,కోటి,బుచ్చిరెడ్డి పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 17:** తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ గారి ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు,మండల యూత్ ప్రెసిడెంట్ మూడు రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఏదైతే గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మరి ఒక అద్భుతమైనటువంటి ఆలోచనతోటి మరి సెక్రటేరియట్ని ప్రపంచంలోనే ఒక ఉన్నతమైన సెక్రటేరియట్ గా నిర్మించి అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టడానికి సంకల్పించిరో దాని ప్లేసులో ఈరోజు తెలంగాణ యావత్ తెలంగాణను కించపరిచే విధంగా నేడు తెలంగాణ ద్రోహి లేనటువంటి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ సెక్రటేరియట్ వద్ద ఈ యొక్క రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని నిరసిస్తూ ఈరోజు తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నమిందల సురేష్ . ఎంపిటిసి శ్రీను.మాజీ ఎంపిటిసి.కుమారస్వామి. బానోత్ గణేష్.సాంబయ్య .సాదు నర్సింగరావు,బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళినాయక్ .గుగులోతు రాజేందర్.రాజు నాయక్. సోషల్ మీడియా ఇంచార్జ్ సుమన్ రాథోడ్.రాజశేఖర్.విజేందర్. సురేష్.తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి.. ప్రకృతిహితమే

**- పండగల పరమార్థం: తాసిల్దార్ నాగరాజు**



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 17:** మండల కేంద్రంలోమారుతీనగర్ కాలనీలో మారుతీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి వద్ద శోభాయాత్ర కు ముఖ్యఅతిథిగా తహసీల్దార్ చప్పిడి నాగరాజు మంగళవారం పాల్గొని పూజలు నిర్వహించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ పండగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ప్రతి పండగ వెనుకా ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉంది. ప్రకృతిలో మమేకమవుతూ నేల–నీరు, చెట్టు – పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతోంది. ఇదే మన భారతీయ సంస్కృతి గొప్పదనం. కాబట్టి వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమివ్వాలన్నారు. ఇక, వినాయక చవితి పండుగ రోజున మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అని పిలుపునిచ్చారు. మారుతీయూత్ ఆధ్వర్యంలో మట్టి గణపతిని ఆరాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు నిమ్మల కుమార్ యాదవ్, ఏఈవో విష్ణు, యూత్ అధ్యక్షుడు సూరబోయిన సందీప్, కార్యదర్శి గంధసిరి కార్తీక్, ఉపాధ్యక్షుడు ఎరనాగి కుమార్, కోశాధికారి నిమ్మల శ్రీను, సలహాదారు పోచారం వీరేశ్ , గాడిపల్లి మనోజ్, ఈరగాని ఉమేష్, వీరేందర్, గుర్రం నరేష్, సాయికిరణ్, సూరబోయిన సతీష్ పాల్గొన్నారు.

## స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.....

**- మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో నర్సింగరావు....**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్ 17:** అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొర్రూరు ఎంపీడీవో నర్సింగరావు అన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా నేడు తొర్రూర్ మండలంలోని నాంచారి మడూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో నర్సింగరావు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన దినోత్సవం మొదలుకొని,అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని వారు తెలిపారు.గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను తొలగించడం, మురుగు కాలువలను శుభ్రం చేస్తూ,దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల మందులను పిచికారి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబర్ రెండు వరకు కొనసాగించాలని అందుకు అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించి విజయవంతం చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పూర్ణచందర్, ఏపీఓ మధు, పంచాయతీ కార్యదర్శి బానోత్ సతీష్,ఫీల్డ్ అసిస్టెంట్ బంగారి రాము, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి సన్నిధిలో సంస్కృతిక కార్యకలాపాలు విజయవంతం

**- ముఖ్య అతిథిగా ఇల్లందు దర్గా గురువు లక్ష్మీనారాయణ**

**- రేసు సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్ఎస్ ప్లాజా ఉత్సవ కమిటీ**



**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్ 16:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రేసు సత్తిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్య కళాపాలకుముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇల్లందు నాగుల్ మీరా దర్గా గురువు శ్రీ లక్ష్మీ నారాయణ కి ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులందరూ ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇల్లందు నాగుల మీద దర్గా గురువు అయిన లక్ష్మీనారాయణ గణనాథుడి మెడలో గజమాలవేసి భక్తులకు ఉపన్యాసం ఇచ్చాడు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయకుడి విగ్రహ ప్రతిష్ట చేయడం చాలా సంతోషకరం అన్నారు ఎప్పటిలా కాకుండా ఈసారి ఇంకా ఘనంగా వినాయకుడి విగ్రహ ప్రతిష్ట చేసి నవరాత్రులు పూజించడం అంటే చాలా కష్టతరం మరియు గొప్ప విషయం అని రేసు సత్తిరెడ్డిని కొనియాడారు నాటి నుంచి నేటి వరకు భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు చేస్తూ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఎప్పటికప్పుడు అందిస్తున్న ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు నన్ను ఇక్కడికి ముఖ్య అతిథిగా పిలిచినందుకు ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రేసు సత్తిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు గణనాథుడి సన్నిధికి రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా విశ్వకర్మ జయంతి.....




**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్ 17:** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కంఠాయపాలెం రోడ్డులో విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా విరాట్ విశ్వకర్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు సల్వోజు దేవేంద్రాచారి మాట్లాడుతూ... సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో కార్పోరేట్ సంఘం నాయకులు దుర్సోజు అంజనా చారి, రాపాక శ్రీనివాస్ చారి, అలుగోజు చంద్రశేఖర్ చారి, కాసోజు శ్రీనివాస్ చారి, అబ్బనపురి సోమలింగాచారి, పబ్బోజు వెంకటాచారి, అబ్బనపురి బ్రహ్మచారి, రాపాక సోమేశ్వర చారి, మునిగంటి వినయ్ కుమార్, కందుకూరి భాస్కర్ చారి, రాపాక విజయ్ కుమార్, అక్కెర విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం

**- జాతీయ జెండావిష్కరణ.....**

**- బిజెపి అర్బన్ పార్టీ అధ్యక్షులు పల్లె కుమార్ ఆధ్వర్యంలో....**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్ 17:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక వివేకానంద సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం మొత్తానికి ఆగస్టు 15,1947లో స్వాతంత్రం సిద్దిస్తే నిజాం నవాబు పాలనలో ఉన్న తెలంగాణా ప్రాంతానికి మాత్రం సెప్టెంబర్ 17,1948లో స్వాతంత్రం వచ్చింది అని, నిజాం నవాబు పాలనలో నరకం చవిచూసిన తెలంగాణ ప్రజలకు భారత ప్రథమ హోం మంత్రి వర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేక చొరవ చూపి ఆపరేషన్ పోలో ద్వారా నిజాం నవాబు మెడలు వంచి తెలంగాణ ప్రజలకు విముక్తి ప్రసాదించాడని తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు చాలా ముఖ్యమైన రోజు అని, తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపాలని నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసిఆర్ పై శివాలెత్తిన రేవంత్ రెడ్డి నేడు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన అమరుల త్యాగం,వారు చేసిన వీరోచిత గాథలు కాలగర్భంలో కలిసి పోకుండా రాబోయే తరాలకు నాటి పోరాట స్ఫూర్తిని తెలియజేసేందుకు ఆనాటిపోరాట ఘట్టాలను,వీరుల చరిత్ర ను పాఠ్యాంశాలు గా చేర్చాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, బీజేపీ బీజేవైఎం నాయకులు రచ్చ కుమార్,పైండ్ల రాజేష్, గడల శేఖర్, కాగు నవీన్,గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్,నూకల నవీన్, పప్పు శెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ,నర్కుటి ఛలపతి రాజ్, భూక్యా నాగేష్, శివగణేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# జడ్పీహెచ్ఎస్ కోమటిపల్లిలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం




**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్ 17:** ఇనుగుర్తి మండలం కోమటిపల్లి ఉన్నత పాఠశాలలో సెప్టెంబరు 17న ప్రజాపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గోలి శ్రీనివాసరెడ్డి గారు జాతీయ జెండాను ఎగురవేసిన తరువాత జాతీయ గీతాలాపన,తెలంగాణ రాష్ట్ర గీతాలాపన చేసారు.అనంతరం ఇంచార్జీ హెడ్మాస్టర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కూడా కొంతకాలం నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు పడ్డ కష్టాలను, నైజాం రజాకార్లు సాగించిన ఆగడాలను సవివరంగా విద్యార్థులకు వివరిస్తూ తదనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ ధౌత్యంతో ఎలా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో కలిసి తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించి నైజాం పరిపాలన నుండి విముక్తి లభించిందో తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ తొలిదశ పోరాట యోధులు మొదలు మలిదశ పోరాటం గుర్తు చేస్తూనే ,ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు,విద్యార్థి వీరులకు వందనాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏ ఏ పీ సి చైర్మన్ కొట్టం చామంతి యాకమూర్తి ,ఉపాధ్యాయులు నరేందర్,రాజయ్య,రంగయ్య, బలరాం, దయాకర్, మాధవ్, మధుకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం అందరికీ మిఠాయిలు, బిస్కెట్లు,చాక్లెట్స్ పంచారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం.....

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు.....**




**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో (సాంబ) సెప్టెంబర్ 17** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మరియు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం ఈరోజు బిఆర్ఎస్ పార్టీ మండల మరియు పట్టణ పార్టీల ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ సోమేశ్వర రావు, మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని తెలంగాణ సెంటిమెంటుతో పెట్టుకున్న వారు ఎవరు రాజకీయాల్లో బతికి బట్ట కట్టలేదని విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్ మండల మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిలు నల మాస ప్రమోద్ %ఢ% కుర్ర శ్రీనివాస్ పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాన్ల ప్రదీప్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు కర్నె నాగరాజు, ధరావత్ జై సింగ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె అంకుష్, కాలు నాయక్, శీలం లింగన్న గౌడ్, తూర్పాటి రవి, మన్నెం రాములు, రాయిశెట్టి వెంకన్న, మాజీ ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, జనార్ధన్ రాజు, దామోదర్ రెడ్డి, పినాకపాణి,పులి వెంకన్న, లేగల వెంకటరెడ్డి, మయూరి వెంకన్న, రమేష్ నాయక్, బచ్చలి సోమన్న, ఆశయ, మాలిక్, గుండాల రంజిత్, ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ, సెప్టెంబర్ 17:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని ప్రజలకు తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మరియు నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నెక్కొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ జడ్పీటీసి సరోజహరికిషన్ నాయక్,పి ఎస్ సి ఎస్ చైర్మన్ మారం రాము,నాయ కులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కొణిజెటి బిక్షపతి,రావుల భాస్కర్ రెడ్డి, దేవానబోయిన వీరభద్రం, కారింగుల సురేష్ గౌడ,బక్కి కుమారస్వామి,మెండే వెంకన్న, ఈదునూరి వెంకన్న,బానోత్ లింగ్య,శోభన్, అశోక్,ఖలీల్, నరేందర్,లావుడ్యా యాకుబ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వరద బాధితులకు అన్నదానం చేసిన సాయి అక్షిత ఇన్ఫ్రా డెవలపర్స్

**- ఆకేరు వాగు దాటికి ఉల్లేపల్లి గ్రామానికి అపార నష్టం జరిగింది**

**- సంస్థ ఎండి సిహెచ్ రాజ్ కుమార్**




**తొలి అక్షరం/మానుకోట, సెప్టెంబర్ 15:** ఆకేరు వాగు వరద ముంపుకు గురైన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామ ప్రజలకు మేము సైతం కూడా అండగా ఉంటామని సాయి అక్షిత ఇన్ఫ్రా డెవలపర్స్ ఎండి సిహెచ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఎండి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉల్లేపల్లి గ్రామానికి ఆకేరు వాగు వరదతో అపార నష్టం జరిగిందని,జరిగిన నష్టాన్ని పూడ్చలేనంతగా రైతులు ఇటు గ్రామ ప్రజలు కట్టు బట్టలతో మిగిలారాన్నారు.జరిగిన ఘటన చాలా బాధాకరమని ఇంకా దాతలు ఎవరైనా ఉంటే కష్టకాలంలో ఉన్న ఉల్లెపల్లి గ్రామ ప్రజలను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చిదుముల తిరుమలేష్,గంట శ్రీనివాస్,పాండురంగ,మాజీ సర్పంచ్ ప్రభాకర్,కిరణ్,వేంకట్ మల్లు,రమేష్, మూర్తి,ప్రణయ్,వినయ్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామగిరి వాసికి "బెస్ట్ టీచర్" అవార్డు..

**- హర్షం వ్యక్తం చేసిన వివేకానంద సాంస్కృతిక సమితి,గ్రామస్తులు..**




**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 17:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామ వాసి షేక్ రంజాన్ మియా కు బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. గ్రామానికి చెందిన బాణీగిభీ, గఫూర్మియాదంపతుల రెండవ సంతానమైన రంజాన్ మియా కడూ బీదరికంలో పుట్టిన విద్యలో చురుకుతనంతో శ్రీరామగిరిలో ప్రాథమిక విద్యను మునగలవీడులో హై స్కూల్ విద్యను,ఓరుగల్లులో ఉన్నత విద్యా నభ్యసించి ఉపాద్యాయ వృత్తిలో చేరి ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చూంచుపల్లి మండలం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు.విద్యారంగం పట్ల రంజాన్ సేవలను గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లయన్స్ క్లబ్ వారి నేతృత్వంలో నిర్వహించిన జిల్లాఉత్తమ ఉపాధ్యాయ అవార్డును క్లబ్ అధ్యక్షులు ఎస్కే దస్తగిరి, కోనేరు పూర్ణచంద్రరావు, లయన్స్ క్లబ్ సభ్యుల చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రంజాన్ మియా అందుకున్నారు.బెస్ట్ టీచర్ అవార్డు అందుకోవడం పట్ల వివేకానంద సాంస్కృతిక సమితి గౌరవ సలహాదారులు చకిలం వెంకటేశ్వర్ రావు, లక్ష్మీనరసింహారావు, కంచనపెల్లి సరస్వతి,డాక్టర్ అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కళాధర్ రాజు వివేకానంద సాంస్కృతిక సమితి అధ్యక్షులు బొమ్మిడి వినోద రెడ్డి ,గ్రామస్తులు పలువురు హర్షం వ్యక్తంచేసి అభినందించారు.

# మాజీ సొసైటీ చైర్మన్ తోగరు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో జల్లి రైతులు డిప్యూటీ తాసిల్దార్ రజినికి వినతి



**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 17:** మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ వివిధ గ్రామా ల రైతులు మాజీ సొసైటీ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో జల్లి గ్రామంలోని గోదాం నిర్మాణం చేపట్టాలని జల్లి గ్రామ రైతు సభ్యులందరూ రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది అదే విధంగా మాజీ సొసైటీ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి మాట్లాడుతూ..చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జల్లి మరియు చుట్టు ప్రక్కల గల పలు గ్రామాల రైతులు వారి యొక్క ప్రయోజన వ్యాజ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జల్లి గ్రామంలో 250 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణాన్ని చేపట్టాలని విన్నవించడం జరిగింది.అదేవిధంగా నిర్మాణం చేయడా నికి రైతులందరూ ఒక్కటిగా ఉన్నారని తద్వారా అది నిర్మితమైతే రైతుకు మంచి మేలు జరుగుతుందని అందువల్ల రైతులు సుముకుతంగా ఉన్నారని ఈసందర్భంగా రైతులు అంతేకాకుండా ఆ గోదాం నిర్మాణానికి జల్లి గ్రామంలోని పోచమ్మ గుడి సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి అన్యక్రాంతానికి గురి అవుతున్న స్థలాన్ని కేటాయించి అందులో రైతులకు గోదామును కట్టి ఆదుకోవాలని అలాగే ఆనిర్మాణానికి పూర్తి సహకారం రైతుల పక్షాన అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీపీ బాదావత్ విజయేందర్,రాజు,డి విజేందర్,యాట శ్రీను,ఎండి సుభాన్,ఏ మహేష్,ఎన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండా వరద బాధితులకు 80 కుటుంబాలకు చీరలు, దుప్పట్లు, లుంగీలు పంపిణీ



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం సెప్టెంబర్ 17:** ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు వరద ప్రహవంతో నిరాశ్యులైన రాకాసి తండా వరద బాధితులకు దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొప్పుల దేవయ్య లేటు ....జయమ్మ మనువడు గాజుల సంజయ్ దేవ్ పుట్టిన రోజు సందర్భంగా రాకాసి తండా వరద బాధితుల 80 కుటుంబాలకు చీరలు దుప్పట్లు మరియు లుంగీలు పంపిణి చేయటం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ ఆడిటర్ కొప్పుల దిలీప్ మేనేజర్ కొప్పుల సౌజన్య రాజేందర్ సింధు నేతాజీ ప్రసన్న వినోద్ మరియు గ్రామ పెద్దలు బాలాజీ మాజీ సర్పంచ్ బానోత్ రవి దేశ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

**- బంధం పల్లిలో ఎస్సీ కాలనీలో ఘనంగా గణేష్ శోభాయాత్ర**





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 17:** వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని బంధం పల్లి లో ఎస్సీ కాలనీ లో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించి కుంకుమ పూజలు దీపాల అలంకరణ అన్నదానాలు నిర్వహించి నవరాత్రి నవరాత్రులు మండపాల వద్ద మహిళలు చిన్నారులు ఆటపాటలతో కన్నుల పండగ సాగిన గణేష్ ఉత్సవాలు నవరాత్రులు ముగియటంతో మంగళవారం గణనాథులను గంగమ్మ ఒడికి చేర్చారు. మండల పరిధిలోని బంధం పల్లి లో ఎస్సీ కాలనీ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ శోభాయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను బంధం పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. శోభాయాత్రలో గ్రామంలో డీజే సప్పులతో యువకుల ఆటపాటలతో గ్రామంలో సందడి నెలకొంది ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల్వాయి చంద్రశేఖర్ శ్రావణి చాగంటి రవి,బిక్షం జిల్లా సైదులు మోటపల్లి శ్రీను చాగంటి భాస్కర్ చాగంటి దాస్ చాగంటి మహేష్ చాగంటి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 17:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పలు కార్యాలయంలో తాసిల్దార్ కార్యాలయంలో సిహెచ్ నాగరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సురేష్. ఎం డి ఓ కే మాధవి. పిఎసిఎస్.చైర్మన్ సంపేటరామ్ గౌడ్. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో కిన్నెర యాకయ్య. వెలుగు కార్యాలయంలో ఏపిఎం వీరయ్య రైతు వేదికలో వినయ్ కుమార్. తో పాటు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శులు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిచారు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సంజయ్ రావు. కార్యదర్శి వెంకటేశ్వర్లు. తోపాటు అధికారులు అంగనవాడి కార్యకర్తలు ఏఎన్ఎంఆశ వర్కర్లు

## ఏలు వారి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పరిపాలన దినోత్సవం




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 17:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఏలు వారి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి స్నేహలత ఆవిష్కరించారు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు.ఆమె మాట్లాడుతూ అమరవీరుల పోరాటాలు త్యాగాల్ని స్మరించుకున్నారు. ఎల్మారెడ్డి అశోక్ రెడ్డి గుండా లక్ష్మారెడ్డి ఎల్లమారెడ్డి వెంకట్రెడ్డి గాజుల శ్రీరాములు పడిశాల వెంకన్న పడిశాల ఉప్పయ్య గుగులోత్ బావ్ సింగ్ గుగులోత్ శ్రీకాంత్ గుగులోత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడు నాయిని అశోక్ ఆధ్వర్యంలో మోడీ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/నెక్కొండ, సెప్టెంబర్ 17:** మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షులు నాయిని అశోక్ ఆధ్వర్యంలో భారతదేశ ముద్దుబిడ్డ దేశాభివృద్ధి ఏకైక లక్ష్యంగా అంకురిత దీక్షతో ముందుకు సాగుతున్న భారతదేశ 17వ ప్రధానమంత్రి వికసిత్ భారత రథసారథి నరేంద్ర మోడీ జన్మ దినాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది.జన్మదిన కార్య క్రమంలో బిజెపి మండల సీనియర్ నాయ కులు, దామరచర్ల రామారావు, శ్రీరంగం శ్రీనివాస్,తాళ్లూరి లక్ష్మయ్య,మోహన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్,ముఖ్య నాయకులు రాంపల్లి రాజగోపాల్, గడ్డల సతీష్, శ్రీరంగం సంపత్,లావుడియా శ్రీనివాస్,మైబు నాయక్,కోల మహేష్,మద్దిశెట్టి సంతోష్ మందాడి రంగారావు, మరియు జిల్లా నాయకులు,పార్టీ ముఖ్య నేతలు సీనియర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు...

**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 17:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పలు కార్యాలయంలోజాతీయ జెండాను అధికారులు ఘనంగా ఆవిష్కరించారు. మంగళ వారం మండల కేంద్రము లో తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోడిచింతల రాజు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ డి ఓ బాల రాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై చిర్ర రమేశ్ బాబు పిఎసిఎస్.క్యాష్ కౌంటర్ లో చైర్మన్ లక్ష్మిచంద్రశేఖర్ రెడ్డి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ నందదేవి.స్థానిక పశు వైద్య శాలలో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ,వెలుగు కార్యాలయంలో ఏపిఎం వరదయ్య రైతు వేదికలో వ్యవసాయ అధికారి యాశ్మీన్ తో పాటు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శులు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిచారు, పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండా విష్కరించారు.విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు ఈ కార్యక్రమంలో అధికారులు అంగనవాడి కార్యకర్తలు ఏఎన్ఎంఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎస్సై సతీష్

## - రేసు సత్తిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

## - అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది ఆర్ఎస్ ప్లాజా కమిటీ సభ్యులు





**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ, సెప్టెంబర్ 16:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలను అందిస్తున్న సందర్భంగా రేసు సత్తిరెడ్డి మాట్లాడుతూ గణనాథుడి పూజలో పాల్గొని ప్రజలు అందరూ ఆశీస్సులు పొందాలి అని కోరారు ఏ అడ్డంకులు ఏ వ్యాధులు ప్రబలకుండా సుఖ సంతోషాలతో ఉండాలని వెడుకున్నట్లు వారు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కుల మత బేధం లేకుండా ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలకు ఉండాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని వారు అన్నారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై సతీష్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుల మతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవాటవుతుందని గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం క్షేమం కోసం పూజలు అన్నదనాల్లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజా ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



**తొలి అక్షరం/నెల్లికుదురు, సెప్టెంబర్ 16:** మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ దేశంలో మహిళలు పిల్లలపై పెరుగుతున్న క్రూరమైన హింస సమాజంలో మరియు పని ప్రదేశాలలో మహిళలపై కొనసాగుతున్న వివక్షను చూసి భారతదేశంలోని పురుషులు మహిళలతో సహా యావత్ కార్మిక వర్గం భయపడుతున్నారు. మహిళలపై అన్ని రకాల వివక్ష హింసను అంతం చేయడానికి మరియు పని ప్రదేశాలలో మహిళలకు పద్ధతి కల్పించడానికి రక్షణ చర్యలు తీసుకోవాలని సిఐటియు తరఫున డిమాండ్ చేస్తున్నాము అన్ని రంగాలలో సమాన వేతనాలు అమలు చేయాలని మహిళలకు ఉమ్మడి చట్టాలు అమలు చేయాలని అన్ని కార్యాలయాలలో మహిళలకు భద్రత కల్పించాలని వైద్యులు నర్సులు పారామెడికల్ సిబ్బంది ఆశా వర్కర్లు మరియు సహా ఆరోగ్య సిబ్బందికి భద్రతను ప్రత్యేక చట్టం చేయాలి ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహిళలపై ఇస్తున్న అరికట్టడానికి అవసరమైన చట్టపరమైన పరిపాలనపరమైన చర్యలు తీసుకోవాలని, లైంగిక ఇన్సా కేసులో దోషులను వారి రాజకీయ అనుబంధాలతో సంబంధం లేకుండా బలమైన రాజకీయ వైఖరిని తీసుకుంటారని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సురేష్ శ్రీను బిక్షపతి ఎల్లయ్య విజయ రేణుక ఉప్పలయ్య ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్లేడ్‌లో సోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 17:** తెలంగాణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని సుబ్లేడ్ గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ ముందుగా సోయబుల్లాఖాన్ విగ్రహాన్ని పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నియంతృప్త నిజాం నుండి తెలంగాణకు విమోచన లభించిన రోజుని ఆయన అన్నారు వేలాది మంది తెలంగాణ ప్రజలు వీరోచితంగా పోరాటం చేశారని అనేక బలిదానాల త్యాగ ఫలితమే తెలంగాణకు స్వాతంత్రం లభించిందని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గం కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ గుండా గోవర్ధన్ శ్రీను నాయక్ మెట్టు అంజి రాచకొండ వెంకన్న కంచం వీరన్న వంగూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏసిఎస్‌సి చైర్మన్ మారం రాము




**తొలి అక్షరం/నెక్కొండ, సెప్టెంబర్ 17:** మండల కేంద్రంలోని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మండల సొసైటీ ఆఫీసులో జాతీయ పతాకాన్ని నెక్కొండ పిఎసిఎస్సి చైర్మన్ మారం రాము ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు వైఎస్ చైర్మన్లు మండే వెంకన్న, ఏఎంసీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, లావుడ్య ,తేజావత్ గోపి సౌరపు శ్రీనివాస్,తాటిపర్తి నాగేంద్రమ్మ,జంగిలి లక్ష్మి,సింగారపు కమలమ్మ,రెడ్డబోయిన కుమారస్వామి,సీఈవో మేడం సురేష్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్ము రవీందర్ రెడ్డి, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, రావుల భాస్కర్ రెడ్డి, కార్ రింగుల సురేష్,గరికపాటి శ్రీనివాస్,గడ్డం రమేష్ కందిక మాణిక్యం, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు



**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్ 17:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం జరిగింది, విఘ్నేశ్వరుని మండపంలో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు,హుండీ,పండ్లు దక్కించుకున్న భక్తులకు విఘ్నాలు తొలగి గణనాథుని ఆశీస్సులతో చేసే ప్రతి వ్యాపారంలోను



మంచి లాభాలు కలిగి కుటుంబ సభ్యులందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు.మరిపెడ మున్సిపాలిటీ లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వరంలోని గణనాథుడికి ప్రత్యేక గుర్తింపు అనేది ఉంటుంది.అలాగే అన్నదానం నిర్వహణ కూడా ఎంతో హాట్టహాసంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు.గణేష్ నవరాత్రులలో యువకులు,పిల్లలు,పెద్దలు గణనాథుని పై భక్తితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు,మహిళా భక్తులు కుంకుమ పూజ నిర్వహించడం తో పాటు ప్రతిరోజూ పూజ కార్యక్రమంలో ప్రత్యేక భక్తి శ్రద్ధలతో చూపించారు.డప్పు వాయిద్యాలతో, ఆటపా టలతో నృత్యాల నడుమ గణనాథున్ని భక్తి శ్రద్ధలతో మళ్లీ రా గణనాథుడా అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు.కమిటీ సభ్యులు దేవరశెట్టి గణేష్,భయ్యా మహేష్,అక్కినపల్లి భాస్కర్,దేవరశెట్టి ఉమేష్,తోట రవి కిరణ్,ఉప్పల రమేష్,ఓడపెల్లి ఉపేందర్,భయ్యా రవి,ఉప్పల మధు, భయ్యా శ్రీను,ఉప్పల వెంకన్న,కర్ణకర్,నరేష్ రెడ్డి,ఉప్పల సత్యం,రాములు, మహిళలు భయ్యా నిర్మల,వెంకటమ్మ,దేవరశెట్టి పద్మ,మంగమ్మ,శైలజా, రేణుక,ఉప్పల సంతోష,మహేశ్వరి,ఉప్పల రేణుక,అక్కినపల్లి నాగమ్మ,సునీత, కావ్య,ప్రియాంక, ఉషా,త్రివేణి, జ్యోష్న,రమ,పిల్లలు,పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు సాయుధ పోరాటలే శరణ్యం ..!!

## - సిపిఎం మండల కార్యదర్శి తిలక్ బాబు..



**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 17:** పేదరిక నిర్మూలనకు సాయుధ పోరాటలే శరణ్యమని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు పిలుపు నిచ్చారు.మంగళ వారం మండల కేంద్రంలోని తెలంగాణ సాయుధ రహితంగా పోరాటం వార్షికోత్సవ సభను ఘనంగా సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలను తీసుకువచ్చి అనేక పోరాటాలు చేస్తే పోరాటాల ఫలితమే నేడు న్యాయం జరిగిందని అన్నారు. నైజం రాచరిక ప్రభుత్వం రద్దు కావాలి దున్నేవాడికి భూమి కావాలి రైతాంగానికి భూమి హక్కులను వెంటనే ఇవ్వాలి. పెట్టి చాకిరి వ్యవస్థ నిర్మించాలని రద్దుపరిచి మాతృభాష లోనే విద్యాబోధన జరగాలని ఈ పోరాటాలు నిర్వహించారాన్నారు. ఈ పోరాటాల ఫలితమే గతంలో పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచామని అన్నారు 3వేల గ్రామాలలో ప్రజారాజ్యం పోరాటాలతోనే ఏర్పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు .భూమిశిస్తూ రద్దు చేసి పేదలకు న్యాయం చేసామని అన్నారు. ఈ పోరాటాలతోనే వెట్టిచకిరిని రద్దు చేశారని తెలిపారు, నిజం పాలనలో స్త్రీల దుస్థితి వర్ణనతీతం అని భూస్వాముల పొలంలో పనిచేసే మహిళలు పిల్లలకు పాలివ్వడానికి ఇంటికి వెళ్లి రావాలంటే భూస్వామికి నమ్మకం పాలు త్రాగే పిల్లలు ఉన్నారని రొమ్ముల నుండి పాలు పిండి చూపించాల్సిన దుస్థితి ఉండేదని అన్నారు .ఇక గుండాల రజాకారుల అత్యాచారులకు అంతులేకుండా ఉండేదని తెలిపారు నిజం సంస్థానంలో పేద ప్రజల దుర్భర జీవితాలకు చర్మ గీతం పాడేందుకు ఆంధ్ర మహాసభ ఆవిర్భవించిందని అన్నారు. ప్రజల రక్షణ కోసం ఏర్పడిన ఈ సంఘం క్రమంగా భూమి పోరాటాల నిర్వహించి నిజం పాలలను అంతమొందించారు విద్యార్థులు కార్మికులు కర్షకులు పేదలు విద్యార్థులు ఐక్యతయి మన హక్కుల కోసం మనం పోరాడుకొని న్యాయం చేసుకునే విధంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగాపిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈసంపల్లి సైదులు పెరుమాండ్ల బాబు గౌడ్ రామ్ కోటి ఐలేష్ సురేష్ హెచ్ వెంకన్న బి వెంకన్న విజయ రేణుక వీరస్వామి శేఖర్ యాకయ్య పాల్గొన్నారు.

# స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.....

## - మొక్కలు కార్యక్రమాన్ని ప్రారంభించిన తాసిల్దార్ నాగరాజు



**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 17:** అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక తాసిల్దార్ నాగరాజు. ఎంపీ ఓ కిన్నెర యాకయ్య అన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ లో 25 మొక్కలు నాటారు మండలంలోని అన్ని గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి విజయవంతం చేసి అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ.మండల వ్యాప్తంగా సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన దినోత్సవం మొదలుకొని,అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని ఆయనఅన్నారు .గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను తొలగించడం, మురుగు కాలువలను శుభ్రం చేస్తూ,దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల మందులను పిచికారి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబర్ రెండు వరకు కొనసాగించాలని అందుకు అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించి విజయవంతం చేయాలని వారు తెలిపారు అనంతరం అధికారులు మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు. ఏపీఎం వీరయ్య. సీసీ బీముడు. కారోబార్ రమేష్. గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, శ్రీలత శ్రావణి.ఆశ వర్కర్లు, జ్యోతి. తదితరులు పాల్గొన్నారు.మొక్కలు నాటే కార్యక్రమానికి గైహాజరైన ఎంపీడీవోఈ కార్యక్రమానికి ఎంపీడీవో హాజరు కాకపోవడంతో మండల ప్రజలు విమర్శలు వస్తున్నాయి ఇంత పెద్ద ప్రోగ్రాం జరుగుతున్న ఆఫీసుల కూర్చొని ఏమి తెలియనట్లుగా వ్యవహరిస్తుంది మండల ప్రజలు ఆమెపై చర్యలు తీసుకోవాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.అసలు మండల కేంద్రంలో ఉన్నదా లేదా అని చర్చలు వస్తున్నాయి .



# సమస్త హస్తకళల రూపశిల్పి శ్రీ విశ్వకర్మ భగవాన్

## - విశ్వ బ్రాహ్మణ గౌరవ అధ్యక్షుడు దాసరోజు దక్షిణామూర్తి



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్17:** సమస్త హస్తకళల రూపశిల్పి శ్రీ విశ్వకర్మ భగవాన్ అని నర్సింహులపేట విశ్వబ్రాహ్మణ సంఘం గౌర అధ్యక్షుడు దాసరోజు దక్షిణామూర్తి అన్నారు.మంగళవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మండల అధ్యక్షుడు దాసరోజు పద్మాచారి మాట్లాడుతూ విశ్వకర్మ భగవాన్ సకలకళ ఆదిదేవుడని,వివిధ రకాల సువర్ణ అభరణాలు మరియు పనిముట్లను సృష్టించి ఇచ్చిన రూపశిల్పి విశ్వకర్మ భగవానుడు అని పేర్కొన్నారు.పనిచేసే వారందరికీ విశ్వకర్మ ఆదర్శ దైవం అని కొనియాడారు. మండల ఉపాధ్యక్షుడు దాసరోజు రామాచారి,ప్రధాన కార్యదర్శి నాగేశ్వర చారి,బ్రహ్మం, వెంకటేశ్వర్లు శ్రీనివాస్,రవి,రాజు,నాగన్నలు పాల్గొన్నారు.

# విద్యుత్ పనుల పునరుద్ధరణకు చర్యలు

## - జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్17:** ఇటీవల కురిసిన వర్షాలకు విరిగిన విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్ల పునరుద్ధరణకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్,డీఈ మధుసూదన్ అన్నారు.మంగళవారం మండలంలోని జయపురం,కౌసల్యదేవిపల్లి,రామన్నగూడెం,ఆకేరు పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల పరిధిలో పర్యటించి పరిశీలించారు.స్థానిక రైతులను,విద్యుత్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని నెల్లికుదురు,నర్సింహులపేట,మరిపెడ,చిన్నగూడూరు,బయ్యారం , గార్ల,కొత్తగూడ,మండలాల పరిధిలోని 83 గ్రామాల్లో విద్యుత్ శాఖకు 2,120 స్తంభాలు,313 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వరద తీవ్రతకు ధ్వంసం అయినట్లు ఆయన తెలిపారు.ప్రాథమికంగా ఐదు కోట్ల వరకు నష్టం వాటిల్లినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యుత్ అధికారి పాండు నాయక్, లైన్ మేన్ మంగీలాల్,రైతులు తదితరులు ఉన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

## - పిండిప్రోలు గ్రామాలలో ఘనంగా గణేష్ శోభాయాత్ర

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 17:** వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించి కుంకుమ పూజలు దీపాల అలంకరణ అన్నదానాలు నిర్వహించి నవరాత్రి నవరాత్రులు మండపాల వద్ద మహిళలు చిన్నారులు ఆటపాటలతో కన్నుల పండగ సాగిన గణేష్ ఉత్సవాలు నవరాత్రులు ముగియటంతో సోమవారం గణనాథులను గంగమ్మ ఒడికి చేర్చారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ శోభాయాత్ర నిర్వహించారు.వారు మాట్లాడుతూ గణేష్ దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను పిండిప్రోలు గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. శోభాయాత్రలో గ్రామంలో డీజే సప్పులతో యువకుల ఆటపాటలతో గ్రామంలో సందడి నెలకొంది ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గణేష్ యూత్ నిర్వాహకులు గోకినపల్లి మహేష్ అల్లో మల్లో గోపి గోకినపల్లి శిరీష జాల గణేష్ జాల సురేష్ ఆనుగం టి మహేష్ కన్నోజు దివ్య ఎర్రబోతుల సాయి షేక్ నాగుల్ మీరా







## ముంపు బాధితులకు నిత్యావసరాలు పంపిణీ



**తొలి అక్షరం/ఖమ్మం, సెప్టెంబర్ 17:** ఖమ్మం నగరం మోతీనగర్ కి చెందిన మున్నేరు ముంపు బాధితులకు గురుసేవా సమితి ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి నిత్యావసరాలను పంపిణీ చేశారు. గురు ప్రసాద్, కళ్లెం వెంకట్ రెడ్డి, జాన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రఘురాం రెడ్డి



**తొలి అక్షరం/ఖమ్మం, సెప్టెంబర్ 17:** ఉభయ జిల్లాల ప్రజలకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆనాడు నెహ్రూ నేతృత్వంలో, సర్దార్ వల్లభాయ్ పటేల్ సారధ్యంలో నిజాం పాలనకు చరమగీతం పాడారని పేర్కొన్నారు. నిజాం కబంధ హస్తాల నుంచి స్వతంత్ర భారత దేశంలో తెలంగాణ రాజ్యం విలీనమైన సెప్టెంబర్ 17..కు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకోవడం హర్షణీయకమని పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో గత పాలకులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించారాని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు మేలు జరిగేలా పాలన కొనసాగుతోందని తెలిపారు.

## పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రులు పొంగులేటి, కొండా సురేఖతో కలిసి పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య



**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 17 :** వరంగల్ ఎస్ఎన్ఎం జంక్షన్ లో రూ. 60లక్షలతో చెప్పట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ గార్లతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. అనంతరం ఎంజిఎం అస్పత్రిలో సింగిల్ డోనర్ ప్లేట్ లెట్స్ (ఎస్ డి పి) బ్లడ్ బ్యాంక్, పిఎంఎస్ ఎస్ వై అస్పత్రిలో ఆధునికరించిన 14 పడకల దయాలసిస్ సెంటర్ ను మంత్రులతో కలిసి ప్రారంభించారు. అలాగే హన్మకొండ టిటిడి జంక్షన్ లో రూ. 50లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు.

## సుల్తానాబాద్ శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు..

**- బ్రహ్మశ్రీ చిలుమోజు వీరనారాయణ చార్యులు**

**తొలి అక్షరం/సుల్తానాబాద్, సెప్టెంబర్ 17:** సెప్టెంబర్ 17న శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవ జయంతి వేడుకలు మహా వైభవంగా జరుపుకుంటామని విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం మాజీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ చిలుమోజు వీరనారాయణ చారి అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరనారాయణ చార్యులు విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలవేసి, జెండా ఆవిష్కరించి, విశ్వకర్మ సంఘం సభ్యులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల పెద్దలు నాయకులు వీరాచార్యులు, పూసాల ఆంజనేయులు, దాసోహం వెంకటేశ్వర్లు, జూపాక కుమారస్వామి, శ్రీమంతుల సదానందం, శ్రీమంతుల సంపత్, వెల్డి గోపాల్, లక్ష్మీనారాయణ, కృష్ణమాచారి, చంద్ర సేన చారి, సత్యనారాయణ, బాలయ్య, వెంకటాచారి, రమేష్, సంతోష్, వెంకట చారి, ఆనందం, అనిల్, అబ్బోజి రాజనందం, అభిలాష్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెన్నారావుపేట సొసైటీపై, ప్రభుత్వ రైతు రుణమాఫీ, ఎస్బిఐ బ్యాంకు ద్వారా సమాచారం కోరిన కాట కుమారస్వామి



**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 17:** చెన్నారావుపేట వ్యవసాయ సహకార సంఘం ప్రభుత్వ రైతు రుణమాఫీ నిధుల కోసం తనిఖీ కోరినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం సీఈవో ఇంతకు మునుపు రాష్ట్ర కార్యాలయం డివిజన్ కార్యాలయం డిప్యూటీ సీఎం ని సమాచారం హక్కు చట్టం 2005 ద్వారా కోరడం జరిగింది హైకోర్టులో సమర్పించడం కోసం పూర్తి సమాచారం కోసం ఎస్బిఐ బ్యాంకు లావాదేవీల రైతు చెక్కుల విషయంపై సమాచారం కోసం ఈరోజు చెన్నారావుపేట ఎస్బిఐ నందు ఆర్టిఐ యాక్ట్ ప్రకారం పది రూపాయల డిడిని ఆర్బిఐ రూల్స్ ప్రకారం జతపరచాల్సిన విషయం కోసం ఎస్ బి ఐ, చెన్నారావుపేట బ్రాంచ్ అడుగగా సిగ్నల్ ప్రాబ్లం ఉంది అని తిరస్కరించగా వెంటనే నర్సంపేట బ్రాంచ్ నందు డీడీలు సేకరించి సమాచారం కోరడం జరిగింది సెక్షన్ 6(1 )ప్రకారం తనిఖీ చట్టం 2జె (1) ప్రకారం భారతదేశ పరుడైన నేను కోరుకున్న సమాచార అంశాలు 1. వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాని కి ఎన్ని ఎస్బిఐ అకౌంట్లు ఉన్నాయి, వాటి అకౌంట్లో ప్రభుత్వ నిధులు ఎంత జమయ్యాయి వాటి జాబితా జిరాక్స్ రూపంలో ఇవ్వగలరు. 2 వ్యవసాయ సహకార సంఘం సీఈవో ప్రభుత్వ అకౌంట్లో ప్రభుత్వ రుణమాఫీ నిధులు ఎంత రైతులకు ఇచ్చిన చెక్కుల జాబితా మొత్తం ఆరు నెలల స్టేట్మెంట్ ఇవ్వగలరు. 3 చెన్నారావుపేట వ్యవసాయ సహకార సంఘం నుండి ఎస్బిఐ బ్యాంక్ చెక్కుల తీసుకున్న రైతుల లిస్ట్ జిరాక్స్ రూపంలో ఇవ్వగలరు అని ఎస్బిఐబ్యాంక్.చెన్నారావుపేట ను సమాచారం కోరినసామాన్యుడు కాట కుమారస్వామి

## వైభవంగా విశ్వకర్మ జయంతి



**తోలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్ 17:** మండల కేంద్రమైన పాపన్నపేట లో మంగళవారంవిశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల0 లోని విశ్వకర్మ నాయకులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి విశ్వకర్మ జెండా ఆవిష్కరించారు. అనంతరం పాతూరు లోని వెంకటేశ్వర ఆలయంలో అట్టహసంగా హెూమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విశ్వకర్మ భగవానుడికి వేద పండితులు నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మండల విశ్వకర్మ నాయకులు మాట్లాడారు. ఇందులో భాగంగా విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు వడ్ల కుబేరుడు, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ చారీ, సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, వెంకటేశం, సాయిలు, రఘు, ప్రభు, శ్రీను, నర్సింలుచారీ, భాగేష్, నాగరాజు, నాయకులు బిజెపి మండల అధ్యక్షులు బికొండ రాములు గురుమూర్తి గౌడ్, నరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం ఆస్పత్రిలో ఫార్మసీ విభాగాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ డా. కడియం కావ్య

- **నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫార్మసీ సిబ్బందిపై ఎంపీ ఆగ్రహం**
- **విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు..**
- **నిరుపేదల ప్రజల ఆరోగ్యానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**తొలిఅక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 17:** వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఫార్మసీ విభాగాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఎంజీఎం ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ ఓ రోగి బంధువు తనకు మందులు ఇవ్వడం లేదన్న విషయాన్ని మంత్రులు, ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రోగిని తీసుకుని నేరుగా ఎంజీఎం ఆస్పత్రిలోని ఫార్మసీ కేంద్రానికి చెరుకుని, పేషెంట్లకు ఇస్తున్న మందులను పరిశీలించారు. మందుల స్టాక్ వివరాలను రిజిస్టర్ ను పరిశీలించారు. ఎన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయో ఎంపీ స్వయంగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల వివరాలను సేకరించారు. స్వతహాగా డాక్టర్ అవ్వడం వలన క్షుణంగా మెడిసిన్స్ గురించి, సీడిఎస్ నుండి రావలసిన మందుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దాదాపు మూడు నెలలుగా మెడిసిన్స్ అందుబాటులో లేకపోయినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫార్మసీ సిబ్బందిపై ఎంపి డాక్టర్ కడియం కావ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదలకు పెద్దదిక్కుగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రిలో కనీసం పెయిన్ కిల్లర్స్ కూడా అందుబాటులో లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. మందులు అందుబాటులో లేవు అంటూ బయటకు రాయడం సరికాదని, మరోసారి ఇలాంటి తప్పులు పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం విషయాన్ని ఎంపీ డా. కడియం కావ్య మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఎంపీ డా.కడియం కావ్య అందించిన వివరాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైద్య అధికారులను మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు అందాల్సిన విద్యా, వైద్యం లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.





## అల్వాల్ హైదరాబాద్‌లో చంద్రపురం కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ స్వర సంగమ కలక్షేత్రం మ్యూజిక్ అండ్ డాన్స్ స్కూల్ వ్యవస్థాపకులు, సంగీత విద్వాంసులు అల్లం లక్ష్మణ్ కుమార్ కర్ణాటక సంగీత కచేరి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), సెప్టెంబర్ 17:** సోమవారం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాదులో అల్వాల్ లో ప్రముఖ చంద్రపురం కమిటీ ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత కచేరి కార్యక్రమం నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రానికి చెందిన అల్లం అర్జున్ రాజు నాలుగో కుమారుడు, స్వర సంగమ కళాక్షేత్రం మ్యూజిక్ అండ్ డ్యాన్స్ స్కూల్ వ్యవస్థాపకులు అల్లం లక్ష్మణ్ కుమార్ వారి శిష్య బృందం తో పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం లో మృదంగ లయ విన్యాసం, వయోలిన్ వాయిద్యం తో కలిసి అల్లం లక్ష్మణ్ కుమార్ గాత్రం లో వారు పాడిన అరుదైన కీర్తనలు ప్రేక్షకులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది కమిటీ సభ్యులు అల్లం లక్ష్మణ్ కుమార్ గారి సంగీతానికి అభిమానులు అయ్యారు, అనంతరం ఆయనని సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. ఇంతటి అద్భుత అవకాశాని కల్పించిన కమిటీ ప్రెసిడెంట్ కి వారి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## దేశ సేవే తన సేవగా తపించే ..కర్మ యోగికి "మోడీ "కి పుట్టిన రోజు శుభాకాంక్షలు..

**- బిజెపి యువ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్...**



**తొలిఅక్షరం/నెల్లికుదురు, సెప్టెంబర్ 17:** తనకు దేశ ప్రజలు ముఖ్యం దేశానికి సేవచేయడంలో తృప్తి మరొకటి లేదు ,దేశ సేవే తన సేవగా ,జీవిస్తూ కర్మ యోగిగా పేరు సంపాదించి న వ్యక్తులలో బావి భారత ప్రధాని నరేంద్ర మోడీ చెప్పక తప్పదని బిజెపి యువ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్ కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ తొలి అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ ,దేశమే దేహంగా బతుకుతున్న మహర్షి ధర్మమే తన ఊపిరిగా జీవిస్తున్న సాహసి దేశ హితమే తన అభిమతంగా సాగుతున్న తాపసి నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న రాజర్షి విమర్శలు ఎన్ని వచ్చిన ఆటంకాలు ఎన్నివచ్చిన్న ఆటంకాలు ఎన్ని ఎదురైనా..అవమానాలు ఎన్ని ఎదుర్కొన్నాం,మొదట దేశం, తర్వాతే దేహం అని నమ్మిన కర్మశీలి మన నరేంద్ర మోడీ అని కొనియాడారు. దేశ పునర్వైభవ స్థాపన కోసం నిరంతరం శ్రమిస్తున్న సహస్రాక్షి అపర వివేకానందుని రూపమై, విశ్వ నాయకుడై నిలిచి, ఆత్మనిర్బర భారత్‌తోలిసబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ లక్ష్యంగా, దేశ రూపురేఖలను మార్చిన, మార్చుతున్న నవభారత దార్శనికులు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మరో సారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు....

- **జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి**
- **జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య**



**తొలిఅక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 17:** తెలంగాణకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ ఓ సిటీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నాటి నిజాం పాలన నుండి జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విముక్తి కల్పిస్తే, గత ప్రభుత్వ నయా నిజాం పాలన నుండి రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విముక్తి కల్పించారాని అన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ఒక ప్రత్యేకత ఉందని, ఎంతో మంది పోరాటాలు, త్యాగాల ఫలితంగా నిజాం నియంతృత్వ పాలన నుండి విముక్తి లభించిందని గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు దొంతి మాధవ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

